

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 20, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


వంగమర్తి ఇసుక రీచ్‌లో 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను

## ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లకు వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

వంగమర్తి ఇసుక రీచ్‌లో పూడిక ద్వారా తీసిన 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పనులకు వినియోగించుకునేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత మే నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో వంగమర్తి ముంపు ప్రాంతంలో సుమారు 8 లక్షలు ఇసుకను పూడికతీత ద్వారా తీసుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ ఇసుకను ఇప్పటివరకు వినియోగించుకోనందున దాన్ని సద్వినియోగం చేసుకునే విషయమై కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంది. ఈ ఇసుకను టీజీఎండీసీకి బదలాయించడం ద్వారా టీజీఎండిసి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, సాండ్ బజార్‌కు కేటాయించేలా తీర్మానించారు. దీంతోపాటు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్‌లను గుర్తించి వాటి ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఇచ్చేందుకు మిగతా 3లో

## పోషణ మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

"పోషణ మాసం" ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. "పోషణ మాసం" పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ స్థాయిలలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లలలో లావు(ఒబేసిటీ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం, పిల్లలకు పోషణ ఆహారంలో మగవారిని భాగస్వామ్యం చేయడం, స్థానిక వంటకాలను ప్రోత్సహించడం, పిల్లలు ఆడుకునేందుకు స్థానికంగా దొరికే చెక్క బొమ్మలు, కర్ర బొమ్మలు, మట్టితో తయారు చేసిన బొమ్మల వాడకం, వినియోగం, పౌష్టికాహార మిషన్ కింద వందరోజుల ప్రణాళికను రూపొందించడం, యోగ చేయడం, రక్తహీనత తగ్గించడం, గ్రామ, వార్డు సభల నిర్వహణ, కిచెన్ గార్డెన్ల పెంపకం, కూరగాయల పెంపకం, పోషణ వాటికల నిర్మాణం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్, తాగునీరు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ, వ్యవసాయ, రెవెన్యూ, హార్టికల్చర్, ఆర్డబ్ల్యూఎస్, స్వయం సహాయక మహిళా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, మున్సిపాలిటీలు భాగస్వామ్యం కానున్నాయి. గత సంవత్సరం జిల్లాలోని దేవరకొండతో పాటు, వివిధ ప్రాంతాలలో పోషణ మాసాన్ని వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం సైతం పోషణ మాసం కింద వినూత్న కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకించి సిడిపివోలు అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్‌ల పెంపకంపై దృష్టి సారించాలని, సొంత భవనాలు ఉన్న 625 అంగన్‌వాడీ కేంద్రాలలో కనీసం 425 కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంచా





లని, ఇందుకు అవసరమైన మొక్కలను స్థానిక ఏపీఎంల ద్వారా తీసుకోవాలని, అవసరమైతే విత్తనాలను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రహరీలు లేని అంగన్వాడీలకు బయో కంచె ఏర్పాటు చేయాలన్నారు. పోషణ వాటికలను పెంచాలని, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కై స్థలాలను గుర్తించాలని చెప్పారు. మిగతా 3లో

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయి

### ఎమ్మెల్యే కుంభం






వలిగొండ, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఆరూర్ ఎంపిటిసి పసల జ్యోతి విజయానంద్ సౌజన్యంతో వారి సోదరుడు స్వర్గీయ పసల సంపత్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడల్లో గెలుపు ఓటములే ముఖ్యం కాదని, గెలుపొందడానికి ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని, క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య నాయకులు కుంభం విద్యాసాగర్‌రెడ్డి, బోళ్ల శ్రీని వాస్, బాతరాజు బాల్ నర్సింహా, చెరుకు శివయ్య, బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్ చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈఓ సుంకోజు భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు గందమల్ల స్వామి రాజ్ గంజి చండీ ప్రసాద్ ఎక్కలదేవి మల్లేశం వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో సమూహాల ఏర్పాటు

### నాయకత్వ లక్షణాలకు తోడ్పాటు



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యావిధానంలో అనేక సంస్కరణలను ప్రవేశపెడుతుంది. తాజాగా సర్కారు బడుల్లో విద్యార్థుల సమూహాలు (స్కూల్ హౌసెస్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ విధానంలో భాగంగా బాలబాలికల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతలు పెంచడం, ఒక బృందంగా ఏర్పడి నిర్ణయాలు తీసుకోవడం లాంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రతి బృందానికి కెప్టెన్,వైస్ కెప్టెన్ ఉంటారు. అందులో ఒకరు బాలురు, ఒకరు బాలిక ఉంటారు. వారికి ప్రధానోపాధ్యాయులు నిధి నుంచి ప్రత్యేక యూనిఫాం మిగతా 3లో

# కట్టడంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : కట్టడంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం బబుల నాయక్ తండ, పెద్దతండ గ్రామాల్లో కట్టడంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కాలినడకతో తిరిగి ఏ స్టేజిలో ఉందని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద తండాలో 10 ఇండ్లు మంజూరైనట్టు అట్టి 10 ఇండ్ల పనులు నిర్మాణ దశలో ఉన్నాయని ,బాబుల నాయక్ తండాలో 5 ఇండ్లకు గాను 5 ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి,పెద్దతండ పంచాయతీ కార్యదర్శి స్వరూప, బబ్బుల నాయక్ తండ పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్, తండ వాసులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు,అర్చక స్వాములు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మ వారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ లాలి పాటల కోలాహలం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తు, శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# దొంగతనం కేసులో వ్యక్తికి 18నెలలు శిక్ష

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని వైన్‌షాప్‌లో 2024 సంవత్సరంలో బెంగళూరుకు చెందిన రమేష్ బిస్తూ అనే వ్యక్తి దొంగతనం చేయగా వైన్ షాప్ యజమాని అయిన పొనుగోటి నరసింహారావు దరఖాస్తు చేయగా అప్పటి సీఐ కేసు నమోదు చేసి కోర్టులో దాఖలు చేయనైనది. ఇట్టి కేసును పిడిఎం దేవరకొండ జడ్జి కేవిఎస్ హరీష్ బాబు సాక్షదాయాలను పరిశీలించి 18 నెలలు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించినారు. ఈ కేసులో ఏపీపీ సంతోష్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించడమైనది గుర్రంపోడు ఎస్ఐ, మధు కోర్ట్ కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్‌ని ఎస్పీ అభినందించారు.

# విద్యార్థులు చదువుతో పాటు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పాఠశాల హెచ్ఎం, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ విద్యార్థులకు దసరా సెలవులకు వెళ్లిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో బాలికల పట్ల ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యమన్నారు. విద్యహక్కు, ఫోక్సోచట్టం, మాదవద్రవ్యాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ టోర్నమెంట్



మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ టోర్నమెంట్ అండర్ -14,17 పోటీల ను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి వెంకటరెడ్డి, తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. కాగా వాలీబాట్ టోర్నమెంట్ పోటీలలో 350 మంది బాలిబాలికలు,50 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,స్కూల్ గేమ్స్ కార్యదర్శి డి.రవి, మండల స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఉపేందర్‌రావు, రంగారావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత బ్యాగులు నోట్ పుస్తకాల పంపిణీ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు యూత్‌ఫర్ సేవా సంస్థ ఆధ్యర్యంలో ఆ సంస్థ కో ఆర్డినేటర్ చిక్కుళ్ల చరణ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల హెచ్ఎం చిక్కుళ్ల గోవిందు ద్వారా రూ.12 వేలు విలువచేసే బ్యాగులు, నోట్ పుస్తకాలను, కంబాస్ బాక్సులను మండల విద్యాధికారి సైదానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ ఫర్ సేవా సంస్థ పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అద్భుతమన్నారు.విద్యార్థులు సేవా సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్,సిఆర్పీలు రమేష్,బ్రహ్మం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః పిల్లలకు ఫాస్ట్‌పుడ్,జింక్ పుడ్స్ వంటి ఆహారాన్ని అందించ వద్దని, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ ఏసిడిపివో లిఖత తల్లిదండ్రులకు సూచించారు. పోషణ్ అభియాన్ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూడవరోజు 6,10 అంగన్‌వాడి కేంద్రాల నందు పోషకాహార తయారీ వంటకాల పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రత్యేక వంటకాల తయారీవిధానంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, అంగన్‌వాడి టీచర్స్ మీసాల నాగమణి, గోవర్ధిని, ప్రవీ,రవి,వినీత, మైసమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# కార్మికుడి మృతి పట్ల నివాళులు



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణానికి చెందిన మార్బుల్ కార్మికుడు చిట్యాల యల్లయ్య అకాల మృతి పట్ల సిటిఐయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ మల్లయ్య,నాయకులు మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెల్ఫేర్‌బోర్డులో బయోమెట్రిక్ విధానం ప్రారంభించడంతో, కార్మికులు పేర్లు నమోదు రెన్యువల్ చేయించుకోవడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీని వలన సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కార్యక్రమంలో కొమరరాజు, నకిరేకంటి అంజయ్య, ఉపతల నరేష్, రామకృష్ణ,షేక్ నాగుల్‌మీరా, రాజు, రాముడు, సైదులు, వెంకటేశ్వర్లు,ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని పొనుగోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేరేడుచర్ల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ సేవాకమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులైన మేకల సందీప్, జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్ఎం జెమిని నరసకుమారి, సిహెచ్ వెంకటరెడ్డి,కోటేశ్వరరావు, సుధాకర్,రాజశేఖర్, పురుషోత్తంలను శాలువా,పూలమాలలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ్య,చెరుకు రాము పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో పేరుకుపోయి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో రోడ్ల సమస్య, డ్రైనేజీల సమస్య, వీధిలైట్ల సమస్యతోపాటు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు సంభవించి ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకునే పరిస్థితులు లేవని నిధుల లేమితో అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా నూతన పెన్షన్ లేక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన పెన్షన్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, దుబ్బ లింగం, భూమి మాధవి, ఏలే కృష్ణ,బూడిద మణెమ్మ, పల్సం బాలయ్య, బత్తుల నరసింహ, కోరబోయిన బుచ్చయ్య, భూమి బాల శంకర్, ఉంగ్రాటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు నిరుపేదలకు వరం

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు నిరుపేదలకు వరమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాధీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామాల లబ్ధిదారులకు 50 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 94 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 34,71,500 రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి షాధీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే ఆర్థిక సహాయం నిరుపేదలకు చేయూతనిస్తుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేద ప్రజల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ఈ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణా రెడ్డి ఎమ్మార్వో దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎస్ఐ యుగేందర్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటి పరిధిలో పలు వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న లోవొల్టేజ్ సమస్యను పరిష్కారం చేస్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని అసంపూర్తిగా కట్టి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను త్వరగా పూర్తి చేసి అర్హత ఉన్న పేద వాళ్ళకి కేటాయిస్తాం అన్నారు. పట్టణంలో అవసరం ఉన్న ప్రతీ చోట సి.సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు నిర్మాణం చేపడుతామని, చిట్యాలలో బతుకమ్మ కుంటను పునర్ నిర్మాణం చేస్తామని అన్నారు. గడిచిన ప్రభుత్వంలో రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారే తప్ప, తప్పుతే అభివృద్ధి చేయలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల అభివృద్ధి కోసం నిరంతరం ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు మారగొని ఆంజనేయులు, జడల చిన్న మల్ల యాదవ్, బెల్లి సత్తయ్య, జిట్ట చంద్రకాంత్, ఎద్దులపూరి పాల్గొన్నారు.

# పోషణ మాసం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక శాసనసభ్యుల సహకారంతో సిడిపివోలు ఒక రోజు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామైక్య సంఘాల సమావేశాలలో ఇతర శాఖలతో పాటు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు ఉండేలా చూడాలని, ఈ సమావేశాలలో ఆర్‌బి ఎస్‌కెల గురించి మాట్లాడలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పోషణ మాసం సందర్భంగా పిల్లలకు నిర్వహించే పరీక్షలు, తదిత అంశాల పై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కిచెన్ గార్డెన్లలో పెంచే కూరగాయలు, మొక్కలపై అవగాహన కల్పించారు. నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు తమ శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు అవసరమైన కిచెన్ గార్డెన్‌ల పెంపకం తదితరు అంశాలపై డిఆర్డిఏ ద్వారా సహకార అందిస్తామని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలుపగా, మహిళా సిస్ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి పోషణ మాసం ప్రాధాన్యతను రోజువారి నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్‌ను సమావేశానికి తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ఆమె సమావేశానికి వెల్లడించారు. ఈ సందర్భంగా పోషణ మాసం పై రొపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, సిడిపివోలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లకు వినియోగించాలి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం చర్చించింది. బ్రాహ్మణపల్లి తాండ, వావిల్ కోల్ రీచుల నుండి డిండి, చందంపేట, పెద్దవూర, పీఏపల్లి, కొండమల్లేపల్లి మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాకు తీర్మానించింది. కనగల్ మండలం ఎం.గౌరారం నుండి అనుముల, గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, కనగల్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనిచ్చేందుకు నిర్ణయించింది. వంగమర్తి, చిత్తలూరు మూసి ఎగువ ప్రాంతం నుండి తీసిన ఇసుకను కేతేపల్లి, కట్టంగూర్, నకిరేకల్, మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనివ్వాలని నిర్ణయించారు. తాటికల్‌లో గత ఫిబ్రవరిలోనే ఏర్పాటుచేసిన ఇసుకరీచ్ నుండి తక్షణమే ఇసుకను సరఫరా చేసేందుకు రెవెన్యూ, పోలీస్, మైన్స్ శాఖ సహకారంతో ఇసుకను సరపరాలు చేసేందుకుగాను సమావేశం అంగీకరించింది. చిట్యాలలో ఉన్న ఇసుక కొరతను తీర్చేందుకు వెంటనే అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకునేలా సమావేశం ఆమోదించింది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మైన్స్ ఏడి శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రౌండ్ వాటర్, టిజిఎండిసి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సర్కారు బడుల్లో సమూహాల ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

కేటాయిస్తారు. ఈ ప్రక్రియ గత నాలుగు రోజులుగా కొన్ని పాఠశాలల్లో చేపడుతున్నారు. ఈ విద్యా ర్థి సమూహాలకు మేధావుల పేర్లు పెడతారు. అబ్దుల్ కలాం బృంద నాయకుడికి ఎరుపు రంగు, శకుంతలాదేవి సమూహ లీడర్‌కు ఆకుపచ్చ, సీవీ రామన్ కెప్టెన్‌కు నీలం రంగు, రవీంద్రనాథ్ ఠాగూర్ బృంద నాయకుడికి పసుపు రంగు యూనిఫాం కేటాయిస్తారు. హెచ్‌ఎంలు, సీనియర్ ఉపాధ్యాయులు కలిసి, బృంద నాయకులను ఎన్నుకుంటారు. ఈ నెల15 నుంచి తల్లిదండ్రుల సమక్షంలో పేర్లు ప్రకటిస్తారు. ప్రతి పాఠశాల నుంచి ఎనిమిది మంది నాయకులను ఎంపిక చేస్తారు. ఈ నెలలో 3వ శనివారం విద్యార్థి కౌన్సిల్ సమావేశం నిర్వహించి సమస్యల పై చర్చిస్తారు. బృంద నాయకుడు బృందంలో విద్యార్థులహాజరు పర్యవేక్షించాలి. మొక్కల సంరక్షణ చూడాలి. వాలంటీర్ల విధులు నిర్వర్తించాలి. పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన, వ్యక్తి త్వ వికాసం, క్రమశిక్షణ, సమయానికి విద్యార్థులు బడికి రావడం, ఉదయం అసెంబ్లీ నిర్వహించడం, మధ్యాహ్న భోజనం అమలు, వ్యక్తిగత పరిశుభ్రత, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో సమావేశాల నిర్వహణ చూసుకోవాల్సి ఉంటుంది.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : న్యాయవాదుల చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగారెడ్డి బార్ అసోసయేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామిక చర్యని పోలీసులు చర్యను స్థానిక న్యాయవాదులు తీవ్రంగా ఖండించి, నాగర్‌కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులైన సాయికుమార్, హనుమాన్‌నాయకులపై ప్రతివాద కక్షిదారులు భౌతిక దాడికి పాల్పడి గాయపర్చడాన్ని శుక్రవారం స్థానిక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ తమ న్యాయ పరమైన హక్కును సాధించుకొనుట కొరకు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్షను భగ్నం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకోని న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల చట్టాన్ని రూపొందించి అమలుపర్చాలని డిమాండ్ చేశారు. తమ విధులు బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషానరీనాలకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందచేశారు. కార్యక్రమంలో చనగాని యాదగిరి, కాల్వవ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, ధూళిపాళ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, కమతం నాగార్జున,కుక్కడపు సైదులు,పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, పిడమర్తి చంద్రయ్య,రమణారెడ్డి,రామలక్ష్మారెడ్డి, శ్రీను నాయక్,శివకృష్ణ,ఆదాం సాహెబ్, అడవి రాముడు, రామారావు,మద్దుల నాగేశ్వరరావు, పసుపులేటి వీరు,రామినేని వెంకటేష్,మునగపాటి గోపి నాథ్,బుడిగ నరేష,నాగపాషా,గొల్లగోపు నవీన్ పాల్గొన్నారు.


# పేరు మార్పు

రాసాల యశ్వంత్, తండ్రి రాసాల లింగస్వామి, గ్రామం భీమనపల్లి, మండలం భూదాన్‌పోచంపల్లి, జిల్లా యాదాద్రి భువనగిరి-508284, తెలంగాణ. ఆధార్ కార్డులో (నెంబర్ 8811 7742 0508) నా పేరు రాసాల యశ్వంత్ బదులు రాసాల వేణు మాధవ్‌గా పేరు తప్పుగా నమోదయ్యింది. దాంతో ఆధార్ కార్డులో నా వాస్తవ పేరును రాసాల యశ్వంత్‌గా మార్చుకుంటున్నాను. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఫోన్ నెంబర్‌కు 9133820763 తెలియజేయగలరు.

# గ్రామపంచాయతీలో స్వచ్ఛతహే సేవా కార్యక్రమాలు

## – సీఈవో డి.శిరీష



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెం, నేలమరి గ్రామపంచాయతీలో వన వనమాత్సవంలో భాగంగా సీఈవో డి.శిరీష శుక్రవారం సొసైటీ ప్లాంటేషన్‌ని సందర్శించారు మొక్కల సంరక్షణకు వాటర్‌ని పెట్టాలని 100% అన్ని మొక్కలు బ్రతికించే విధంగా చర్యలు తీసుకోవాలని నరసింహుల గూడెం పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కి నేలమర్రి కార్యదర్శి సంతోష్ కి సూచనలు చేశారు. అదేవిధంగా వెంకట్రాంపురం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అన్ని గ్రామాలలో కూడా స్వచ్ఛత సేవ కార్యక్రమాలు అక్టోబర్ రెండు వరకు చేపట్టాలని ఎంపిడిఓకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పరమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ నరేష్, ఈజీఎస్ శైలజ, ఈసీ కళ్యాణి, టెక్నికల్ అసిస్టెంట్ ఎం.రాంబాబు, నరసింహుల గూడెం, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ నేలమర్రి, కార్యదర్శి సంతోష్, వెంకట్రాంపురం, కార్యదర్శి జి.కళ్యాణి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్ శ్రీనివాస్ కళ్యాణి వసంత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

## – తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన కోనేటి ఎల్లయ్య, కోనేటి నరసింహ, కోనేటి నాగయ్య, జన్నపాల బక్కయ్య, పాకాల లింగయ్య, రొయ్య గోపాల్, సుంకరబోయిన నాగయ్య, కోనేటి లింగస్వామి, సింగపంగా నరసింహ శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జన్నపాల శ్రీను, కురుపటి లింగయ్య, పాకాల దినేష్, ఉయ్యాల మల్లేష్, మేడబోయిన శ్రీను, వస్కుల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తశిబిరం నిర్వహిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటకలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డిలు రానున్నట్లు తెలిపారు.రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తశిబిరంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మనదేశంలో చాలా మంది సమయానికి రక్తం అందక మృత్యువాత పడుతున్నారని, అలాగే చిన్న వయస్సులో తలసేమియా వచ్చి చాలామంది పిల్లలు బాధపడుతున్నారని వారందరికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణదానం చేయవచ్చు అన్నారు.

# శరీర దారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

### మినిస్టేడియంను అభివృద్ధి పరిచి స్టేట్ లెవెల్ గేమ్స్ ఏర్పాటు చేస్తాం..

### తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా..

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

నూతనకల్, మేజర్‌న్యూస్ : శరీర దారుద్యతకు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర పౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) తుంగతుర్తి నియోజకవర్గస్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల ఖో ఖో క్రీడలకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం మండల విద్యాధికారి రాములు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి ఉపాధ్యాయులు దిక్సూచిగా ఉండాలని కోరారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని మినీ స్టేడియంను పునరుద్ధరించి రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క వార్డును కూడా వేరే పార్టీకి వెళ్లకుండా ప్రతి వార్డు కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకునే విధంగా తన వంతు కృషి చేస్తానని, దానికై ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కలిసి కృషి చేయాలని అన్నారు. రైతులకు యూరియాను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ పొరపాటు ఏమి లేదని కేంద్ర ప్రభుత్వమే మనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్రం మొత్తంలో మన నియోజకవర్గానికే కావలసినంత యూరియాను అందించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ రెండు సంవత్సరాల పరిపాలన కాలంలో 1800 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. చిల్పకుంట్ల, అలుగునూరు రహదారుల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ క్రీడోత్సవాల బహుమతి ప్రధానానికి జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, తీగల గిరిధర్ రెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డిలు దాతలుగా వ్యవహరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, అక్షర పౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య,చైర్మన్ యాస రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు






నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు గుగులోతు కృష్ణా నాయక్, దరిపెల్లి వీరన్న, కృష్ణ ప్రశాంత్, కట్ట మల్లారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి,భూరెడ్డి సంజీవరెడ్డి, తాడూరు లింగయ్య, నకిరేకంటి వెంకన్న, లింగాల రామచంద్రయ్య,అనంతుల నాగలింగం, అన్ని పాఠశాలల పీడీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యం గౌడ్‌కు సన్మానం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానిక శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ సత్యం గౌడ్‌ను ఆ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ కళాశాలల, విద్యార్థుల సమస్యలు యూనివర్సిటీ అధికారులకు విన్నవించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన యాజమాన్య మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.సూరిబాబుశర్మ, అధ్యాపక బృందం బి.ప్రవీణ్, పి.సతీష్ రెడ్డి, కె.మమత, పి.సురేష్, టి.లక్ష్మయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాదగిరిగుట్ట మండలం, చొల్లేరు గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కౌకుంట్ల మల్లా రెడ్డిని శుక్రవారం పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

# దాతృత్వం చాటుకున్న చిలువేరు మంగయ్య

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి దేవలమ్మనాగరం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవా ఆధ్వర్యంలో ట్రెజరర్ చిలువేరు మంగయ్య దాతృత్వంతో విద్యార్థులకు టై, బెల్ట్ లను కార్యక్రమానికి సిఐ మన్మధకుమార్ పాల్గోని వితరణ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు తిరందాసు జగన్, ఎంఈఓ గురువారావు, మాజీ సర్పంచ్ కల్లెం శ్రీనివాస్ రెడ్డి ప్రాధానోపాద్యయులు సభ్యులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు టై, బెల్ట్, మెటీరియల్స్ అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ హయత్‌నగర్ వారి ఆధ్వర్యంలో 55 మంది విద్యార్థులకు, సుమారు 20వేల రూపాయల టై, బెల్టు, ఐడి కార్డు, పెన్ను, పెన్సిల్, టిఎల్‌ఎం మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంత రం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డి. అప్పా రావు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సాయికుమార్, లయన్స్ క్లబ్ కార్యదర్శి జి.మల్లారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, దేవా ప్రసాద్, నాగ శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల స్వామి, గ్రామస్తులు ముద్దం సత్యం యాదవ్, ప్రసాదం విష్ణు, మల్లేష్ యాదవ్, బద్దం వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, యాదిరెడ్డి, మల్లయ్య, ఝాన్సీ భవాని పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు సుక్క సానిత 36000, పర్వతం ప్రవీణ్ 60000, మామిండ్ల రాములమ్మ 60000 లకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గొడిసె భూషణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల సతిష్ చారి, తోట బాబు, పెరుమాళ, దానయ్య, కాగు అంజయ్య, మెట్టు రాంరెడ్డి, కొమ్మన రమేష్, కొంతం శ్రీనివాస్, కంజర్ల శంకరయ్య, అముదాల నరసింహ, లింగాల శ్రీరాములు, లింగాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌కు వినతి

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో హెూటల్‌లో కల్తీ నూనె వాడకుండా చూడాలని, నాణ్యతలేని నీటిని సరఫరా చేస్తున్న వాటర్ ప్యూరి ఫైడ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుమిడెల్లి పరుశురాము లు, ముఖ్య సలహాదారులు శివరాత్రి మత్స్యగిరి, ఉపాధ్యక్షులు ఊర సారయ్య, ప్రధా న కార్యదర్శి అన్నందాస్ మత్స్యగిరి, సోషల్ మీడియా ఇన్చార్జి మర్రి కమల్నాథ్, కమిటీ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా లిక్కర్ దందా...!

## బెల్ట్ షాపులకు సపరేట్ కోట..!

## ఇటువైపు కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ అధికారులు..





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న మూడు లిక్కర్ దుకాణాలు ఒకే కాంపౌండ్‌లో ఉండ డం యజమానులకు బాగానే గిట్టిబాటవుతుంది. ఎంతలా అంటే మండల వ్యాప్తంగా ఉన్న బెల్టు షాపులతో పాటు పక్క మండలాల బెల్టు షాపులకు సైతం ఇక్కడ ఉన్న మూడు లిక్కర్ దుకాణాల్లో ఇక్కడ ఉన్న సరుకు వెళ్తుందంటే దందా ఏ లెవెల్లో సాగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని మందుబాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్‌లో దొరకని మద్యం బెల్టు షాపులలో ఎలా దొరుకుతుందని వారు ఫైర్ అవుతున్నారు. బెల్ట్ షాపు లకు నచ్చిన రేటుకు అమ్ముకుంటూ వైన్స్ యజమానులు అదనపు వసూళ్లకు తెర లేపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా ఏ నైటు వెళ్లిన బెల్ట్ షాపుల నుండి మద్యం విక్రయిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం. గుర్తింపు పొందిన కొన్ని రకాల మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారని మందుబాబులు గొడవకు దిగుతున్న పరిస్థితి. మర్రిగూడ వైన్స్ వైపు ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు కన్నెత్తి చూడలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తతంగం మొత్తం ఎక్సైజ్ అధికారు లకు తెలిసే నడుస్తుందని మద్యం ప్రియులు చర్చించుకుంటున్నారు. గ్రామ గ్రామా న బెల్టు షాపులను మూసివేయాలన్నా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను ఇక్కడి వైన్స్ యజమానులు పాటిస్తున్నట్టు నటిస్తున్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా వంశపారంపర్య ధర్మకర్త జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త భాస్కరరాయణి నరసింహమూర్తి జన్మదిన వేడు కలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను యాదగిరి గుట్ట దేవస్థానం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్తగా దేవస్థానంలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా ఆయన చేసే కృషి ఎనలేనిది స్వామివారి నిత్య కైంకర్యాలు ఎప్పటికప్పుడు శాస్త్రో క్తంగా సజావుగా జరిగేలా వీరు పటిష్టమైన చర్యలు తీసుకుంటారు. అదేవిధంగా కొండపైన అటు భక్తులకు, ఇటు ఉద్యోగులకు, వ్యాపారులకు ఎప్పటికప్పుడు అం దుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుంటారు. ఆయన అందరికీ అన్ని రకాలుగా అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ ఉండడంతో అన్ని వర్గాల వారు ఆయన సేవలపట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారులు ఆయనను ఆయన జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వర్తక సంఘం ప్రతినిధులు తడక వెంకటేష్, నరసింహారావు కొన్ని రమేష్, బెజగం శివకుమార్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.



# డ్రాయింగ్ పోటీలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి

## ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారత సాంస్కృతిక, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియం వారు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీలు శుక్రవారం యాదగిరిగుట్ట ఎస్. ఎల్.ఎన్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను ఇటువంటి చిత్రలేఖన పోటీలు వెలికి తీస్తాయని ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. వికసిత్ భారత్ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ఆయన అందించి, ఆశీర్వదించారు. “వికసిత్ భారత్ కే రంగ్, కళా కే సంగ్ “ అనే అంశం పైన జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 140 మంది విద్యార్థులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కావలసిన డ్రాయింగ్ షీట్లు, రంగులు నిర్వాహకులు అందిం చి, భోజన వసతి కల్పించారు. పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థుల వివరా లు మొదటి బహుమతి రూ.10,000, ఏ.కీర్తి, జడ్పీహెచ్‌ఎస్ యాదగిరిగుట్ట, రెండ వ బహుమతి రూ.5000, కె.అశోక్, జడ్పీహెచ్‌ఎస్ రాయగిరి, మూడవ బహుమతి రూ.2500, ఎస్.కె.అజిత్, తెలంగాణ మోడల్ స్కూల్, వలిగొండ, ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కరికి వెయ్యి రూ.లు, వి.లాస్య, జడ్పీహెచ్‌ఎస్, పోచంపల్లి, పి.లాస్య, జడ్పీహెచ్‌ఎస్ యాదగిరిగుట్ట, ఏ.భవ్యశ్రీ, జడ్పీహెచ్‌ఎస్ కల్లూర్. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ డి.గణేష్, మండల విద్యాధికారి కె.శరత్ యామిని, సి.ఎం. ఓ.పెసరు లింగారెడ్డి, సాలార్ జంగ్ మ్యూజియం క్యూరేటర్లు ఆర్.బి.నాయక్, జి.కుసుమ్, రమణ కుమారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్‌కు ప్రత్యేక బస్ సర్వీసులు



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి బాపట్ల సూర్య లంక బీచ్, చీరాల బీచ్‌కి 36 సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సు లు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పెద్దలకు 800, పిల్లలకు 500 బస్ చార్జీ అని తెలిపారు. బస్ 21వ తేదీ ఆదివారం ఉదయం 4 గంటలకు బయలుదేరి, అదే రోజు రాత్రి 9 గంటలకి మిర్యాలగూడకి తిరిగి వస్తుంద న్నారు. వివరాలకు 929800 8888 సంప్రదించాలని కోరారు.

# అమ్మవారి శరన్నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని మాల్ శ్రీ గాయత్రి పీఠ వ్యవస్థాపకులు క్రొవిడి.సత్య సాయి బాబా శాస్త్రి తెలిపారు. ప్రతిరోజు అమ్మవారికి వివిధ రూపాల అలంకరణలతో పూజలు నిర్వహిస్తారని, 11 రోజులు అమ్మవారు ఉత్సవాలు జరుగుతాయని అన్నారు. అమ్మవారి నిత్య పూజా కార్యక్రమ వివరాలు : అమ్మలను గన్న అమ్మ, జగజ్జనని, జగన్మాత, ఆదిపరాశక్తి, ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్రీశ్రీశ్రీ అమ్మవారి దేవి శరన్నవరాత్రుల మహొూత్సవాలు ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ పూజ, 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, కలశ స్థాపన పూజ మండపారాధన, శ్రీ చక్ర అర్చన చండీ పారాయణం, నీరాజనా మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరుగుతాయని, సాయంకాలం 6 గంటల నుండి శ్రీ గాయత్రి సహస్ర కుంకుమార్చన, అన్నపూర్ణాదేవి సహస్ర కుంకుమార్చన, దుర్గాదేవి అష్టోత్తర పూజ, మహిషాసుర మర్దిని దేవి పూజ, నీరాజనం మంత్రపుష్పములు లాంటి పూజా కార్యక్రమాలు 11 రోజులు నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలియజేశారు, కావున యావన్మంది భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారి వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలో సాయిబాబా గుడి పక్కన, రచ్చబండ దగ్గర, పోలేపల్లి రాంనగర్, కురుమ పెల్లి, తక్కలపల్లి, వెంకటం పేట, ఉమాపురం, మల్లెపెల్లి, కురుమేడు, చింతపల్లి, వివిధ గ్రామాలలో భక్తులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా గ్రామాలలో మంటపాలు ఏర్పాటు చేసి భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. దసరా నవరాత్రి వేడుక సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్లు కురుమేడు గ్రామస్తులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జ్ఞానశ్రీ

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని జ్ఞానశ్రీ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 13వ తేదీన మేళ్లచెర్వు మండలంలో సూర్యాపేట కబడ్డీ అసోసియేషన్ సహకారంతో, మేళ్లచెర్వు మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబస్ జూనియర్ బాలబాలికల ఎంపికల్లో జ్ఞానశ్రీ ప్రతిభ కనబర్చడంతో సూర్యాపేట జిల్లా బాలికల జట్టులో చోటు దక్కించుకుంది. ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో జ్ఞానశ్రీ సూర్యాపేట జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. జ్ఞాశ్రీ రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల శుక్రవారం క్రీడాభిమానులు, జిల్లా, మండల కబడ్డీ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్ హర్షం వ్యక్తం చేశారు.

# పిహెచ్‌సి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వైద్యశిబిరం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో చిన్న పిల్లలకు సంబంధించి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఆస్పత్రి నుండి వచ్చిన చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ రాజ్‌కుమార్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా 24 మంది చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందన్నారు. అవసరమైన వారికి హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించామని,హిమోగ్లోబిన్‌శాతం తక్కువ ఉన్న వారికి పరీక్షలు నిర్వహించామన్నారు.కార్యక్ర మంలో సూపర్‌వైజర్స్ అంజయ్యగౌడ్,వెంకటరమణ, స్టాఫ్‌నర్సు యశోద, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రేవతి, ఏఎన్‌ఎం అంజలి, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మహేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో 1996 -1997 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు రూ. 75 వేలు సమకూర్చి బాధిత మహేష్ కుటుంబానికి శుక్రవారం అందచేశారు. కార్యక్ర మంలో రవ్వ అశోక్ కుమార్, మల్లెబోయిన గణేష్, దొంత జగన్, రాధారపు మల్లేష్, రేణుక పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టు భద్రతను ఎస్‌పిఎఫ్‌కు అప్పగించాలి



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్ః నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను ఎస్ఫిఎఫ్‌కు అప్పగించాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండేకు మున్సిపాలిటి మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ , మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ వినతపత్రం అందచేశారు. కెఆర్ఎంబి చైర్మన్ బిపి పాండూఏ, కెఆర్ఎంబి సభ్యులు కెకె జాన్గిడ్‌లకు విజయవిహార్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. మాజీ సిఎం కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్పీఎఫ్ బలగాతో నాగార్జునసాగర్‌కు పటిష్టమైన భద్రతను కల్పించారని, సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత క ల్పించుట పై చైర్మన్‌ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ బలగాలను ఉపసంహరించాలని, తెలంగాణ ఎస్పీఎఫ్ బలగాలను ఉపసంహారించాలని, తెలంగాణ ఎస్పీఎఫ్ బలగాలకు డ్యాంభద్రత అప్పజెప్పాలని కోరారు. కెఆర్ఎంబి చైర్మన్ సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కెఆర్ఎంబీ సభ్యులు కెకె జాన్గిడ్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసరావు,సాగర్ డ్యాం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సీతారాం, ఏఈ కృష్ణయ్య పాల్గొన్నారు.

# వరస దొంగతనాల కేసులో ఇద్దరి అరెస్టు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః నియోజకవర్గంలో వరస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ మోహన్‌బాబు తెలిపారు.శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం ఎల్‌బీనగర్‌లో,అదేవిధంగా హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో దొంగతనాలకు పాల్పడి బంగారం,వెండి, నగదును దొంగలించిన కేసులో ఇద్దరిని కోదాడలో అదుపులోకి తీసుకున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాకు చెందిన బులసార గంగశివ సాయి యుగంధర్, కాకినాడ జిల్లాకు చెందిన గౌరీ మల్లీశ్వరీని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశామన్నారు. నిందితుల వద్ద నుండి కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని, త్వరలో మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకుని దొంగతనాల కేసులలో సొమ్మును రికవరీ చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : డా. సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్యారారం, గద్దిరాల్ల తండా ఉపాధ్యాయులకు, ఉత్తమ ఉపాధ్యాయులు నిర్మలాజ్యోతి, శ్రీదేవిలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రోజారాణి, మాజీ ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి, ప్యారారం మాజీ సర్పంచ్ చిమ్ముల రవీందర్‌రెడ్డి, కార్యదర్శి మల్లేష్, ఎచ్ఎం హైమావతి, విజయ్ కుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు తనిఖీ

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో త్రివిక్రమ్, తహాశీల్ధారు శ్రీనావాస రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో

# చిత్రలేఖనం పోటీలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన పురస్కరించుకోని సేవా పక్షంలో భాగంగా పట్టణ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర భారత్ వికసిత భారత్ అంశాలపై పట్టణ పరిధి తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షురాలు, నియోజకవర్గ మహిళా మోర్చ క న్వినర్ కడార కల్పన-ఐలయ్య యాదవ్, మాజీ నియోజకవర్గ పార్టీ కన్వినర్ దూడల బిక్షం మాజీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, సేవా పక్షం పట్టణ కన్వినర్ ఆలె చిరంజీవి, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక పట్టణ మహిళా మోర్చా పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఉడుగు విజయ లక్ష్మి , పట్టణ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం,బత్తుల జంగయ్య, బత్తుల జనార్ధన్, చీకూరి ప్రభాకర్, పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, ఉపాధ్యాక్షులు తోకల సాయికుమార్, పర్నె గాయత్రి రెడ్డి, గుండెబోయిన వేణు యాదవ్, యువ మోర్చ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, ఎల్లంకి పాండు, వరగంటి భాను ప్రకాశ్, కృష్ణవేణి మమత విజయలక్ష్మి, అశ్విని, దుర్గయ్య, ముత్యాలు, విఘ్నేష్ తదితరులు పాల్గోన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక నియమావళిలు రద్దు చేయాలి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం

### రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోటం రాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక నియమావళిలు రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోటం రాజు పేర్కోన్నారు. శుక్రవారం సిఐటీయు అనుబంధం అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహసభలు పట్టణ కేంద్రలోని గట్టు శ్రీరాములు వివాహ వేడుకల మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గోని సంఘ కార్యలయంలో జెండా అవిష్కరణ చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ మహసభలకు ముఖ్య అతిధిగా ఆయన పాల్గోని ప్రసంగించారు. భవన నిర్మాణంలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెరుగడంతో మధ్యతరగతి ప్రజలు, చిన్న స్థాయి బిల్డర్‌లు నిర్మాణం చేపట్టడమే వదిలేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు గోరిగె స్వాములు, జిల్లా ఉపాధ్యాక్షులు ఎండీ పాష, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యాక్షులు గోశిక కరుణాకర్, నందీశ్వర్, దాసు, నరసింహ, శ్రీరాములు శివ, సంధ్యారాణి, మల్లేశం, రామచంద్రం, కృష్ణ, మారయ్య, సైదులు బిక్షపతి తదితరులు పాల్గోన్నారు.



### పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు

# రెండు జాతీయ అవార్డులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబై వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు బెస్ట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇన్ ఇండియా, బెస్ట్ కాంప్లెయన్స్ ట్రాన్స్ఫర్మేషన్ రెండు జాతీయ అవార్డులు దక్కాయి. ఈ రెండు అవార్డులను బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబై వారు గురువారం గోవాలో నిర్వహించిన జాతీయ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో గోవా సహకార శాఖ మంత్రి సుబాష్ శిరోద్కర్, చైర్మన్ నేషనల్ అర్బన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ జ్యోతింద్ర బాబు మెహతా చేతుల మీదుగా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్‌లతోపాటు బ్యాంకు పాలకవర్గ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ 15 శాఖలకు విస్తరించిందని, అతి త్వరలో మరొక 7 బ్రాంచీలను ప్రారంభించనున్నామని తెలిపారు. బ్యాంకుకు జాతీయ అవార్డులు రావడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. సిఇఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతో జాతీయ బ్యాంకులకు ధీటుగా అధునాతన సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామని, ఖాతాదారులందరు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డెరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ స్కూల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి కావలిసిన సదుపాయాలు, విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు బస్సు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరడంతో వెంటనే అన్ని రకాల సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

### ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. మండలంలోని మంతపురి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసి, సీసీ రోడ్డును ప్రారంభించారు. పటేల్‌గూడెం గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభించి, సాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి పలు సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతరం సారాజిపేట చెరువు అలుగున పరిశీలించి చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత తూర్పుగూడెం గ్రామంలో సిసి రోడ్డు, పీర్ల కొట్టాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పిహెచ్‌సిని జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



చండూర్, మేజర్‌న్యూస్ : జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ శుక్రవారం చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజు స్వాస్థ్ నారి. స్వశక్తి పరివార్ అభియాన్ (ఆరోగ్యం మహిళ శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమంలో భాగంగా జరిగిన హెల్త్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలకు అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి తగు వైద్యం అందించాలన్నారు. తదుపరి వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, హైరిస్క్ గర్భిణీ స్త్రీల రిజిస్టర్, బాలింతలు మరియు చిన్నారులకు వేసే వ్యాక్సిన్ నిల్వలు, కుక్క, పాముకాటు మందుల రిజిస్టర్ పరిశీలించడం జరిగింది. ల్యాబ్‌లో వివిధ రక్త పరీక్షల రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ మాస రాజు, డాక్టర్ సంధ్య బ్లేస్సి, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

# మంత్రి ఉత్తమ్ తండ్రి సంవత్సరికంలో పాల్గొన్న నాయకులు





కోదాడ, మేజర్‌న్యూస్ : నీటి పారుదల పౌర సరపాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ప్రథమ సంవత్సరికం కార్యక్రమం హైదరాబాదులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా నాయకులందరూ పాల్గొన్నారు. చిలుకూరు మండలం నుండి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు వేమూరు సురేష్, జనపనేని కృష్ణారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సుందరి వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి, వేమూరినాగేశ్వరరావుతోపాటు పలువురు నాయకులు మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డిలను కలిసి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

# ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యవంతం

### - జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

### - స్వస్త్ నారి స్వశక్తి పరివారం అభియాన్ ప్రారంభం

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్.పుట్ల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారి స్వశక్తి పరివారం అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని స్వస్త్ నారి స్వశక్తి పరివారం అభియాన్ ప్రవేశ పెట్టిందన్నారు.స్వస్త్ నారి అంటేనే స్వశక్తి పరివారం అని మహిళలు శక్తివంతంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం బలపడుతుందన్నారు. అందరూ ఈ అభియాన్‌లో చురుకుగా పాల్గొని లబ్ధి పొందాలి అని కోరారు.ఈ అభియాన్‌లో భాగంగా మహిళలకు ప్రమాదకర వ్యాధులపై స్క్రీనింగ్, అవగాహన సదస్సులు, పోషకాహారం ప్రాధాన్యం, మాతృ శిశు ఆరోగ్య రక్షణ వంటి అంశాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయి వరకు మహిళా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు, మధుమోహం, రక్తపోటు స్క్రీనింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, గైనకాల జిస్ట్ డాక్టర్ వింద్యావళి, మండల వైద్యాధికారుణిలు డాక్టర్ మాధురి, డాక్టర్ నర్మద, సూపర్వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

